ఐటీ టవర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

ఐటీ హబ్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

సిద్దిపేట రూరల్, జూన్ 12, ప్రభాతవార్త : రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ఈనెల 15న సిద్దిపేటలో ప్రారంభించే ఐటీ టవర్ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ శ్వేతతో కలిసి పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఐటీ టవర్ పక్కనే భారీ బహి రంగ సభకు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఐటీ టవర్ బయటలోపల ఎలాంటి చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేయాలన్నారు. కంప్యూ టర్ మిగతా పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఈనెల 13న పోలీసు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను వారు పరిశీలించారు.

నేడు పట్టుబడిన వాహనాల వేలం

రామాయంపేట ఎక్సైజ్ సీఐ జయసుధ

రామాయంపేట, జూన్ 12, ప్రభాతవార్త : ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ రామాయంపేట సర్కిల్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన మూడు వాహనాలను ఈరోజు మంగళవారం నాడు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు బహిరంగ వేలం జరుపబడుతుందని రామాయంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయసుధ తెలిపారు. సోమవారం నాడు ఆమె స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన మూడు స్క్రాప్ కండీషన్ వాహనాలు బజాజ్ స్కూటర్ ఎపి 23-6657, అంబాసిడర్ కారు ఎఎఎ 4816, టాటా ఏస్ నాలుగు చక్రాల ఆటో ఎపి 25 ఎక్స్ 6908 నంబర్లు గల వాహనాలను బుధవారం నాడు ఉదయం 11 గంటలకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుపబడుతుందన్నారు. వేలంలో పాల్గొనదలచినవారు నిర్ణయించిన ధరలో 25 శాతం ముందుగా చెల్లించిన వారు మాత్రమే వేలం పాటలో అర్హులని ఆమె పేర్కొన్నారు. ఇతర వివరాల కొరకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఆరోగ్య కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ఆరోగ్య కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ 5కె, 10కె రన్‌ను పోలీసుశాఖ అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. 5కె,10కె రన్‌ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వద్ద ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ ఎన్.శ్వేత, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. 5కె, 10కె రన్ పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగి తిరిగి డిగ్రీ కళాశాల మైదానంకు చేరుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి రోజు తప్పకుండా వాకింగ్ రన్నింగ్,యోగ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, సీపీ ఎన్.శ్వేతలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అరోగ్యంగా ఉంటేనే జీవితం సాఫీగా సాగుతుందన్నారు. అరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు.

విజేతలు వీరే..

మహిళ విభాగంలో 10కె రన్‌లో ప్రథమ కళ్యాణి, ద్వితీయ శ్రావణి, తృతీయ బహుమతి వర్షినిలు అందుకున్నారు. పురుషుల విభాగంలో ప్రథమ అభిషేక్, ద్వితీయ సి.హెచ్.ప్రవీణ్, తృతీయ సంతోష్, మహిళల విభాగం 5కె రన్‌లో ప్రథమ హారిక,ద్వితీయ బి. ఇందు, తృతీయ బి.కావేరి, పురుషుల విభాగంలో ప్రథమ తిరుపతి, ద్వితీయ ప్రవీణ్, తృతీయ అజయ్‌లు అందుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్, పోలీసు అధికారులు రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, దేవారెడ్డి, రమేష్, ఫణిందర్, ప్రజాప్రతినిధులు, యువతి, యువకులు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 14 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన : సీపీ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత

సిద్దిపేట రూరల్, జూన్ 12, ప్రభాతవార్త : రాష్ట్ర పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన పోలీసు ఉద్యోగాల రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 14 నుంచి 26 వరకు పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సర్టిఫికెట్లు పరిశీలన ఉంటుందని సీపీ శ్వేత తెలిపారు. సోమవారం అమె పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెరిఫికేషన్ అన్‌లైన్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జా గ్రత్తగా చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. మహిళా అభ్యర్థులకు 3 కౌంటర్లు, పురుషులకు 6 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకరావాలన్నారు. అభ్యర్థులకు పంపించిన ఇంటిమేషన్ లెటర్లో ఉన్న నియమ నిబంధనలు పాటించాలన్నారు. సమావేశంలో పోలీసు అధికారులు మహేందర్, సుభాష్‌చంద్రబోస్, రఘుపతిరెడ్డి, ధరణికుమార్, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్, మహమ్మద్ జమీల్ పాషా, మహ్మద్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

సంఘట స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మిరుదొడ్డి, జూన్ 12, ప్రభాతవార్త : వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మోతే గ్రామానికి చెందిన జంగం చెత్తలయ్య(57) అదే గ్రామానికి చెందిన రైతు కొరంపల్ల నరసింహారెడ్డి భూమిని కౌలుకు చేస్తూ అదివారం వ్యవసాయ పనుల నిమిత్తం మధ్యాహ్నం సమయంలో వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు అందోళనకు గురియ్యారు. సోమవారం ఉదయం కుటుంబీకులు వ్యవసాయ బావి వద్ద పొలంలోని బోర్ స్టార్టర్ డబ్బా వద్ద ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

వనదుర్గా ప్రాజెక్టులో నీట మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట, జూన్ 12, ప్రభాతవార్త: వనదుర్గా ప్రాజెక్టులో నీట మునిగి చికిత్స పొందుతూ ఓ మృతి చెందాడు. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిషా రాష్ట్రం రాయ్‌ఘడ్ జిల్లాకు చెందిన శ్రీధర్ సబార్ (22) గత ఏడాది క్రితం బతుకు దెరువు కోసం సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని ఓ పరిశ్రమలో పని చేస్తున్నాడు. ఆదివారం తమ బంధువు అయినా వినోద్, ఇతర స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయం వద్దకు వచ్చారు. దర్శనం తరువాత ఆలయ సమీపంలోని వనదుర్గా ప్రాజెక్టు వద్దకు వెళ్లి అక్కడ ఈత కోసం ప్రాజెక్టులోకి దిగారు. ఈ క్రమంలో శ్రీధర్ ప్రాజెక్టుపై నుండి కిందికి దూకడంతో జారి నీటిలో పడి తలకు గాయమైంది. దీంతో వెంటనే అక్కడ ఉన్న తోటి స్నేహితులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడు బంధువు బినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మెదక్‌లో ఉత్సాహంగా తెలంగాణ 2కే రన్

జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

తెలంగాణ 2కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మెదక్ అర్బన్, జూన్12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 2కే రన్ ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. మెదక్ నియోజకవర్గానికి సంబంధించి మెదక్ పట్టణంలోని స్థానిక రాందాస్ చౌరస్తా నుండి ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శినిలు జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి రన్‌లో పోలీసులు, జిల్లా అధికారులు, సిబ్బంది, యువజన సంఘాలు, యువత, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాల్లోకి బెలూన్లు ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ టర్న్స్ 10 భంగిమలో విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఆకర్షించాయి. ఎంతో హుషారుగా ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఈ 9 ఏండ్లలో అన్ని రంగాలలో ఎంతో ప్రగతిని సాధించుకున్నామన్నారు. యువత శారీరక ధృడత్వంపై దృష్టి సారించి ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ క్రీడకారులను ప్రోత్సహిస్తున్నదని, ప్రతి గ్రామంలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇటీవల సీఎం కప్పు కూడా నిర్వహించుకున్నామని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ పేరిట ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసుకొని యువతకు క్రీడలు, వ్యాయామం పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి ఫలాలు అందుకునే దిశగా యువత ధృడంగా ఆరోగ్యంగా ఉండాలని, శారీరకంగా ధృడత్వం సాధించగలిగితే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. తద్వారా నిర్దేశించుకున్న లక్ష్య సాధన సులువు అవుతుందన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇంతవరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో విజయవంతమయ్యాని, 22 వరకు జరిగే మిగతా కార్యక్రమాలలో ఇదే స్ఫూర్తితో పాల్గొనాలని కోరారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత శాంతి భద్రతలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పించిందని, నేడు దేశంలోని మన పోలీసు వ్యవస్థను అగ్రగామిగా నిలిపింది అన్నారు. తద్వారా అన్ని రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సైదులు, ఆర్డీవో సాయిరాం, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్‌సాగర్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, యువత, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

తెలంగాణ రన్ అదుర్స్

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

- రాష్ట్ర అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

పటాన్‌చెరువు, జూన్ 12, ప్రభాతవార్త: నాడు స్వరాష్ట్ర సాధనలో.. నేడు బంగారు తెలంగాణ రూపకల్పనలో యువత పాత్ర కీలకమని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు సోమవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఇక్రిసాట్ నుండి పటాన్‌చెరువు మైత్రి మైదానం వరకు ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రన్‌లో ఎమ్మెల్యే పాల్గొన్ని అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో తెలంగాణ యువత మెరుగైన ప్రతిభ కనబరుస్తుందన్నారు. ప్రధానంగా క్రీడలు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింపచేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ సమస్య యువత పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యత లభించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. పటాన్‌చెరువు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకుల కోసం 2017, 2022 సంవత్సరాలలో సొంత నిధులతో ఉచిత పోలీస్ శిక్షణ అందించడం జరిగిందని, సుమారు 500 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ జడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యదవ్, పుష్ప నగేష్, డిఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, డిఎస్‌పి భీమ్‌రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీఐలు, ఎస్ఐలు, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సభస్థలిలో బేలూన్‌లను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

నర్సాపూర్, జూన్ 12, ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధితో పాటు తెలంగాణ ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటు ప్రస్తుతం ఆరోగ్యమే మహాభాగ్యమని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా నర్సాపూర్ పోలీసుల అధ్వర్యంలో సిఐ షేక్ లాల్ మధార్ నేతృత్వంలో తెలంగాణ 2 కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ లు హాజరు కాగా ఈ 2 కె రన్ కార్యక్రమంలోమండల తహాశీల్దార్ ఆంజనేయులు, ఎస్ఐ శివకుమార్,మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్, ఎంఈఓ బుచ్యానాయక్ , పోలసు శాఖ, మున్సిపల్ అధికారులు,సిబ్బంది,ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ 2 కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంబించారు. ఈ 2 కె రన్ కార్యక్రమం నర్సాపూర్ పట్టణంలోని పద్మజా ఆసుపత్రి నుండి ప్రారంభ మై బస్టాండ్ రోడ్డు మీదుగా అల్లూరి సీతారామారాజు గిరిజన గురుకుల పాఠశాల వరకు సాగింది. ఈ2 కు రన్ లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఉత్సాహంగా పాల్గొని యువకులతో పాటు రన్ చేశారు.ఈ సందర్భంగా అల్లూరి గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు తెలంగాణ 2 కె రన్ ను సిఎం కెసిఆర్ తీసుకురావడం జరిగిందన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని అందరు ఆరోగ్యంగా ఉంటేనే తెలంగాణా రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై సమయం తీసుకొని ప్రద్ధ వహించి రోజుకు 3 కిలోమీటర్లు రన్నింగ్ చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ శారీరక ధృడత్వంపై ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కప్ టోర్నమెంట్‌లు జరిగాయని తెలిపారు.. ఈసిఎం కప్ టోర్నమెంట్ లో మెదక్ జిల్లా రాష్ట్ర స్థాయికి వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆర్డీఓ శ్రీనివాసులు, సిఐ షేక్‌లాల్ మధార్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి,మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్, ఎంఈఓ బుచ్యానాయక్,మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్,ఎఫ్ఆర్ఓ అంబర్‌సింగ్, ఎస్ఐ శివకుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, నాగేశ్, ఆంజనేయులుగౌడ్, కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో వ్యక్తి దారుణ హత్య

-పోలీసు ఠాణాలో లొంగిపోయిన దుండగులు

-స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి రఘు

హత్యకు గురైన వ్యక్తిని పరిశీలిస్తున్న డిఎస్‌పి రఘు దృశ్యం

జహీరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలో సోమవారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలో పట్టపగలు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హతమార్చారు. పట్టణంలోని గడి సమీపంలో వతన్ బాగ్‌కు చెందిన మక్సూద్ (40) తనకు తెలిసిన వ్యక్తులు మాట్లాడుకుందాం రమ్మంటూ పిలువడంతో మక్సూద్ తన బంధువుతో కలిసి మోటారు సైకిల్‌పై పశువుల సంత వద్ద గల ఈద్గా సమీపంలోని సలీం హోటల్ వద్దకు చేరుకోగానే అప్పటికి హతమార్చేందుకు సిద్దంగా ఉన్న దుండగులు మక్సూద్‌పై కత్తులు, తల్వార్‌లతో అటుగా ఉన్న వారు చూస్తుండగానే దాడిచేసి హతమార్చారు. సంఘటన స్థలాన్ని డిఎస్‌పి రఘు పోలీసు అధికారులు, సిబ్బందితో చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హత్యకు గురైన వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు సంబంధించిన కారాణాలు తెలియాల్సి ఉంది. అయితే హత్య చేసిన నిందితులు పోలీసు ఠాణాలో లొంగిపోయినట్లు తెలుస్తోంది.

అధికారుల అలసత్వంపై ఎమ్మెల్యే మండిపాటు

-సాధాసీదాగా సర్వసభ్య సమావేశం

-సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే, జడ్పివైస్ చైర్మెన్

-అధికారుల తీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెలే్య సతీష్‌కుమార్

హుస్నాబాద్ రూరల్,జూన్ 11, ప్రభాతవార్త

హుస్నాబాద్ మండలం అభివృద్ధి పనులతో పాటు సమస్యల పరిష్కారం విషయంలో అధికారుల అలసత్వంపై ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సర్వసభ్య సమావేశం హుస్నాబాద్‌లో సాధాసీదాగా సాగింది. ఈ సమావేశానికి ఎంపిపి లకావత్ మానససుభాష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ హాజరైన నేపథ్యంలో ప్రజాప్రతినిధులు పలు అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై సభకు తెచ్చినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును శాసనసభ్యుని దృష్టికి తీసుకురాగా ఈ పద్ధతిని ఇకనైనా అధికారులు మార్చుకుని పని చేసి మంచి పేరును తెచ్చుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి శాసనసభ్యునితో పాటు జడ్పి వైస్ చైర్‌పర్సన్ రాయిరెడ్డి రాజారెడ్డిలు హాజరయ్యారు. వ్యవసాయశాఖతో ప్రారంభమైన సమావేశం సమగ్ర శిశు సంక్షేమ శాఖతో ముగింసింది.మధ్యలో జరిగిన మిషన్ భగీరథ అధికారులతో పోతారం (ఎస్) ఎంపిటిసి శ్రీనివాస్ వాగ్వాదానికి దిగారు.తమ గ్రామంలో ఇప్పటి వరకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని ప్రతీ సమావేశంలో అడుగుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేయగా..ఆ శాఖ డిఈ మాట్లాడుతూ ఆ గ్రామ ప్రజా ప్రతినిధులే సమకు సహకరించడం లేదని ఇలాంటి విషయాలో సభలో తాము ఎలా చెప్పగలమన్నారు.ఈ విషయంలో జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్ రేపు ఉదయమే అధికారులు ఆ గ్రామానికి జిల్లా వైస్ చైర్మెన్ రాజిరెడ్డి రాజారెడ్డితో కలసి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం విద్యుత్‌శాఖ డిఈ ప్రగతి నివేదిక ప్రవేశ పెట్టి ఏదైనా సమస్యలు తెలపాలని కోరగా పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తమ గ్రామానికి చెందిన కొంత మంది రైతుల పశువులు విద్యుత్‌శాక్‌కు గురై పరిహారం కోసం ఎదురు చూస్తున్నారని వారికి త్వరగా పరిహారం అందించే విధంగా చూడాలన్నారు. అనంతరం విద్యాశాఖ నుండి ఎంఈవొ ప్రగతి నివేదిక చదివి వినిపించగా సమస్యలు తెలపాలని కోరగా పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తమ గ్రామంలో ఉన్న ప్రథమిక పాఠశాలను ఎత్తివేసే యోజనలో ఉన్నట్లు తెలుస్తోందని, గతంలో వందల మంది ఉన్న పాఠశాలలో నేడు పదుల సంఖ్యలో ఉండడానికి కారణం పాఠశాలలో కనీస సౌకర్యాలు లుకపోవడమేనని ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఆయన సొంతంగా విద్యార్థులను పాఠశాలలోకి చేర్చేందుకు ఒక ఆటోను ఏర్పాటు చేసి ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు 12 మందిని పెంచామని రానున్న రోజుల్లో ఈ సంఖ్యను మరింత పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ పాఠశాలలో ప్రభుత్వం స్పందించి బడిబాట కార్యక్రమంలో పూర్తి వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరుకాకపోగా వచ్చిన సభ్యులే అధికారుల తీరుపై మండిపడ్డారు.సమావేశం అన ంతరం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సమావేశం సజావుగా జరిగేందుకు సహకరించిన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కుమారస్వామి,వైస్ ఎంపిపి దేవసాని నిర్మలనరసింహారెడ్డి,ఎఎంసి చైర్మెన్ తిరుపతిరెడ్డితో పాటు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో...

అక్కన్నపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ప్లెక్సీలతో నిరసన తెలిపారు.అనంతరం అనంతరం ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత రాష్ట్ర ముఖ

బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి ఆమోదం తెలిపిన చైర్‌పర్సన్

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు సమావేశంలో చైర్‌పర్సన్ హారిక,డైరెక్టర్లు

కంటోన్మెంట్,జూన్ 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు సమావేశంలో పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్కెట్ చైర్‌పర్సన్ హారిక ఆనంద్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 80 లక్షల వ్యయంతో మారె ట్ యార్డులో అభివృద్ధి పనులను చేపట్టేందుకు వ్యవసాయ సంచాలకులకు ఏక గ్రీవ తీర్మాణం చేసి తీర్మాణ రిపోర్ట్‌ను పంపించారు. బోయిన్‌పల్లి మారె ట్‌ను భరత్ నగర్ ప్రత్యే క మార్కెట్ విభజించేందుకు మారె ట్ కమిటీ ఆస్థులు, ఉద్యో గులను విభజించుటకు తీర్మాణం జరిగింది. బోయిన్‌పల్లి మార్కెట్‌లో 38 మంది ఉద్యోగులలో 31 మంది ఉద్యో గులు బోయిన్‌పల్లిలో పనిచేయుటకు,7 మంది ఉద్యోగులు భరత్ నగర్ మార్కెట్‌లో పనిచేయుటకు తీర్మాణించారు. అదే విధంగా 20 మంది సెక్యురిటీ గార్డ్‌లలో 16 మంది బోయిన్‌పల్లి, 4 మంది కూకట్‌పల్లి మార్కెట్‌కు పనిచేయుటకు నిర్ణయించడం జరిగింది. అదే విధంగా రూ.2.83 పై చిలుకు నిల్వను రూ.1.90 కోట్లు బోయిన్‌పల్లికి రూ. 97 లక్షలు,కూకట్‌పల్లి మార్కెట్‌కు నిల్వ బడ్జెట్‌ను కెటాయించినట్లు తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, మారె ట్ యార్డు గ్రేడ్ -1 కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, డైరెక్టర్లు బండి రామక్రిష్ణ, మీనా భాస్కర్,దేవులపల్లి శ్రీనివాస్, బత్తుల నారాయణ, ఎం.గిరిధర్,డి.శ్రీనివాస్ గౌడ్, షేక్ నయూమ్, సుషాంత్‌రెడి డ్డి, బి.భాస్కర్, జవహర్‌లాల్, ఎస్.ప్రభాకర్,గౌతమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులలో కూరకుపోయిన రాష్ట్రానికి దశాబ్ది ఉత్సవాలు అవసరమా?

టి-జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం డిమాండ్

సైఫాబాద్, జూన్ 12 ప్రభాతవార్త: పోరాడి సాధించుకుని మిగుల బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్లాది రూపాయలు ఖర్చుచేయడం సిగ్గుచేటని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఎసి) ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం విమర్శించారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసి, ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగ యువత అల్లాడి పోతున్నదని, పండించిన దాన్యాన్ని అమ్ముకోలేని స్థితిలో దాన్యం కుప్పలపైనే ప్రాణాలను వదులుతున్న రైతులను అదుకోకుండా, ఫార్మ కంపెనీల పేరుతో హరిత వనాల పేరుతో ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. మరోక ప్రక్క పాత భవనాలను కూలగోడుతూ అనవసరంగా కొత్త భవనాలు నిర్మిస్తూ అవసరం లేనివాటిపై వేల కోట్లు వృదా చేస్తూ తెలంగాణ ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేస్తున్నదని ఆరోపించారు. తన కుటుంబం బాగుపడితే దానిని తెలంగాణ కుటుంబాలు బాగుపడ్డట్టు గ్లోబల్ ప్రచారం చేస్తూ నిరంతరం అబద్దాలు చెప్పి, చెప్పి ఆవే నిజాలని ప్రజలను నమ్మిస్తూ మోసపూరిత పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలకు ప్రభుత్వం ఎంత ఖర్చుచేస్తున్నదో ?, ప్రజలకు తెలియజేయాలని, అభివృద్ధి పేరిట ఈ 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఎంత అప్పు చేసింది, ఒక్కొక్క తలపైన ఎంత అప్పు పడిందో తెలియజేస్తూ ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ఇటికాల పురుషోత్తం డిమాండ్ చేశారు.

ప్రతి ఏటా బస్తీ వాసులు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

ఓల్డ్‌మడ్ ఫోర్డ్ లో తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో కేక్ కట్ చేస్తున్న జంపన

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : ప్రతి ఏటా కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని మూడవ వార్డు మడ్ ఫోర్డ్‌లో బస్తీ వాసులు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు.ఆదివారం రాత్రి జరిగిన ఈ వేడుకలలో జంపనతో పాటు బీజేపీ మహాకాళీ జిల్లా అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణా కోసం పోరాటం తరువాత ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని,అప్పటి నుంచి ఈ బస్తీ వాసులు ప్రతి ఏటా క్రమం తప్పకుండా వేడుకలు నిర్వహించుకుంటున్నారని,ఈ ఏడాది కూడా (దశాబ్ది) వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఓల్డ్‌మడ్ ఫోర్డ్ బస్తీలో తన హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.బస్తీ వాసులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,వారి ప్రతి విషయంలో అండగా నిలుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,అజీజుద్దీన్, కుమార్, స్వర్ణలత,ముజావుద్దీన్, వినోద్‌కుమార్,అజయ్,స్వప్న,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెన్షన్ పెంచిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

ఓల్డ్‌బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : దివ్యాంగుల పెన్షన్ ను రూ 3,116ల నుంచి రూ 4,116లకు పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓల్డ్‌బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా సోమవారం ఓల్డ్‌బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిత్ర పటాలకు ముద్దం స్థానిక మహిళలు, యువకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ గౌడ్,కర్రె జంగయ్య,ఎజాజ్,మన్నె ఉదయ్ యాదవ్, డివిజన్ ప్రశిడెంట్ ఇర్ఫాన్,జనరల్ సెక్రటరీ హరినాథ్,మహిళా ప్రశిడెంట్ లలిత,గడ్డం నర్సింగ్ రావు,జాంగీర్,మట్టి శ్రీనివాస్,బుర్రి యాదగిరి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

50లక్షల రూపాయల నిధులతో అల్లంతోట బాయి పార్కు అభివృద్ధి: ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : అల్లంతోట బాయి లోని పార్కును సుమారు 50లక్షల రూపాయలతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మాధవరం అధికారులను ఆదేశించారు.ఈ మేరకు ఆయన ఫోన్ లో ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలియజేసారు.పార్కుకు ప్రస్తుతం ఉన్న ప్రహరీ నిర్మాణాన్ని మరింత ఎత్తు పెంచాలని,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని,షటిల్ కోర్టు,స్కేటింగ్ ట్రాక్‌లను ఆధునీకరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆగస్టు నాటికి పార్కు పనులు పూర్తి కావాలని అప్పుడు తాను మరో సారి వచ్చి ప్రారంభిస్తానని ఎమ్మెల్యే మాధవరం చెప్పారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉంటున్న సీనియర్ సిటిజన్స్ ఎమ్మెల్యేను కలిసి పార్కును అభివృద్ధి చేయాలని కోరడంతో మాధవరం పై విధంగా స్పందించారు.

'గాంధీనగర్ వార్డు కార్యాలయం' ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, జూన్ 12 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పరిధిలోని చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్ పక్కనే ఉన్న కృష్ణపత్రిక స్థలంలో వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే అందరికి ఆమోదయోగ్యంగా ఉంటుందని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా కృష్ణపత్రిక కార్యాలయం ఉన్న స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, నగర బిజెపి నేత ఎ.వినయకుమార్, జిహెచ్ఎంసి డీఈ గీతా,అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి పరిశీలించారు. వార్డు కార్యాలయం ఏర్పాటు విషయంలో ప్రజావ్యతిరేక అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్థలాన్ని పరిశీలించాలని కోరారు. ఈ భవనంలో కొద్దిపాటి మరమ్మత్తులు చేస్తే భవనం వార్డు కార్యాలయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

2కె రన్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్, జూన్ 12 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. గోల్నాక అల్వాల్ నుంచి ప్రారంభమైన రన్ ఓల్డ్ అల్వాల్ లోని ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద ముగిసింది. పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పౌరులు రన్‌లో పాలు పంచుకున్నారు. బంగారు తెలంగాణా రాష్ట్ర సాధనలో పోలీసు శాఖది కీలక పాత్రని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ గంగాధర్, ఎస్ ఐలు భాస్కర్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా టీచర్స్ తీర్చిదిద్దాలి

విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు భారత భావిపౌరులైన విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, మన సంస్కృతి, సంప్రదాయాలు ముఖ్యమని వీటిని అలవరుచుకోవాలని, ఎనాటికి మరువరాదని సూచించారు. పాఠశాల ల పున:ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హిమాయత్‌నగర్‌లోని సెయింట్ పీటర్స్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్, బుక్స్, స్కూల్ డ్రస్‌లు పంపిణి చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులపై టీచర్లు, తల్లిదండ్రులు ఎక్కువగా దృష్టి పెటి్ట ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఇఓ ఎం.విజయలక్ష్మి, డిప్యూటి ఐఓఎస్ ఎస్.లక్ష్మణ్‌సింగ్, హైదర్‌గూడ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, పీటర్స్ కాంప్లెక్స్ హెచ్ఎం దుర్గారాణి, ఎన్.సౌజన్య, ఉజ్మా ఆఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐకి రుద్రాక్ష మల్లేష్ రాజీనామా

హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త: సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి కార్యవర్గ సభ్యుడు రుద్రాక్ష మల్లేష్ తన పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు జిల్లా కార్యదర్శికి రాజీనామా లేఖను పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. పార్టీలో తనకు కొంతమంది వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందుకు, తనకు జరిగిన అవమానాన్ని తట్టుకోలేక రాజీనామా చేశానన్నారు. 1998 నుంచి పార్టీలో పనిచేస్తున్నానని, ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లాకు ప్రధాన కార్యదర్శిగా 9 సంవత్సరాలు పనిచేయడం జరిగిందని, ఆటో డ్రైవర్లందరిని ఒకతాటిపైకి తీసుకువచ్చానని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు టెక్స్ట్‌బుక్స్,యూనిఫాంలు అందజేసిన టీఎన్

బేగంపేట జూన్ 12,ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యను అభ్యసిస్తున్న చిన్నారులు అంటే తన కెంతో ఇష్టమని,వారిలో కష్టపడే తత్వం ఎక్కువగా ఉంటుందని,బోయిన్ పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ అన్నారు.సోమవారం కంటోన్మెంట్ నియోజక వర్గం రసూల్‌పురా గన్ బజార్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఒకటి నుంచి ఐదవ తరగతి చదువుకుంటున్న విధ్యార్థులకు టెక్స్ట్‌బుక్స్ స్కూల్ యూనిఫాంలను అందజేసారు.ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద, మధ్యతరగతి విధ్యార్థులకు సహాయం చేయాలని టీఎన్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరక్టర్ దేవళ్ల పల్లి శ్యాంరెడ్డి,నర్సింహ,వాహాబ్, ఉస్మాన్, సురేష్,ప్రవీణ్,పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గణేష్, టీచర్లు,విధ్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో విషయంలో రాజీ ప్రసక్తే లేదు

ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

గుడిమల్కాపూర్ బాలాజీనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం, జూన్ 12, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్తానిక ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను విడుదల చేయించి అభివృద్ధి చేస్తున్న ఘనత మజ్లిస్ పార్టికే దక్కుతుందన్నారు. సోమవారం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు డ్రైనేజీ, వర్షపు నీరు, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్లడంతో వెంట ఉన్న సంబంధిత శాఖల అధికారులతో సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గుడిమల్కాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నానని తెలిపారు. అత్యధికంగా నిధులను ఖర్చు చేస్తూ అభివృద్ధి చేస్తున్నానన్నారు. బాలాజీనగర్‌లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులను కోరారు. ఆయన వెంట గుడిమల్కాపూర్ సిఐ రవి, స్థానిక నాయకులు వై. అనీల్‌చారి, మల్లిఖార్జున్, సామ సురేందర్‌రెడ్డి, వెంకటేష్, సంతోష్ కాలనీ వాసులు లక్ష్మణ్, నరసింహారెడ్డి, బాబూరావు, సురేష్‌చారి, చంద్రయ్య, కిషన్‌సింగ్, మనోహర్, రాజు, రఘువీర్, రమేష్‌లు ఉన్నారు.

అన్ని డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జూన్ 12,ప్రభాత వార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కల్సి ఐసీఐసీఐ బ్యాంకు ఏటీఎం వద్ద 20లక్షలతో సీసీ రోడ్లు లేయింగ్,శ్యాంలాల్ బిల్డింగ్ బస్తీ దవాఖానా దగ్గర 83లక్షలతో సీసీ రోడ్లు లేయింగ్,అల్లంతోట బావి ఫ్యాంధ లూన్స్ పక్కన 66లక్షలతో సీసీ రోడ్లు లేయింగ్ మొత్తం కోటి 69లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లను అభివృద్ధి పథంలోకి తీసికెళ్లేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఎంతో సహకరిస్తున్నారని,అలాగే బేగంపేట వాసుల దశాబ్దాల కల శ్మశాన వాటికను ఇటీవలే ప్రారంభించుకున్నామన్నారు. అక్కడక్కడా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు టి.శ్రీహరి,నాయకులు డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్,రాజయ్య, జనరల్ సెక్రటరీ నరేష్,సీనియర్ నాయకులు సి,సత్యనారాయణ,యాదగిరిగౌడ్, గోవింద్,బంగారి శ్రీను పాల్గొన్నారు.

బాలలకు పనివద్దు.. చదువే ముద్దు

ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్

ధర్నాచౌక్, జూన్ 12, ప్రభాతవార్త: బాలలకు పని వద్దు చదువే ముద్దు అని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. సోమవారం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినం సందర్భంగా ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్, నవభారత, ప్రకృతి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని మెరం బొంద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సదస్సు నిర్వహించారు. బాల కార్మిక నిర్మూలన కోసం వారం రోజుల పాటు ప్రభఉత్వ పాఠశాలలో, స్లమ్ ఏరియాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు కథలు, గొప్ప మానవతా విలువలు కలిగిన నాయకుల చరిత్ర పుస్తకాలు, పోషకాహారం అందచేశారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు బాల కార్మిక వ్యవస్థను అంతం చేయటానికి కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణవేణి, ప్రిన్స్‌పాల్ వై.విజయ, ఉపాధ్యాయురాలు ఏ.రమాదేవి పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యువకుడు మృతి

ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త : ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్మాన్‌ఘాట్ చౌరస్తాలో సోమవారం ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ద్విచక్ర వాహనాన్ని ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో శివ(20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇద్దరు యువకులకు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. శివ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి నేతలు

అల్వాల్, జూన్ 12 ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ నేత ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను అల్వాల్‌కు చెందిన పార్టీ నేతలు సోమవారం కలిసారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ పరంగా ఉన్న తమైన పదవి అదిరోహించనున్నారనే సమాచారంతో పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండుగుల వెంకటేష్ నేతృత్వంలో నేతలు కార్యకర్తలు ముందుగానే ఆయనను సన్మానించారు. ఈటెల నేతృత్వంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు మల్లిఖార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న శ్రీనివాస్

అడ్డగుట్ట బి -సెక్షన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న

అడ్డగుట్ట, జూన్ 12 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను దశాల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. సోమవారం అడ్డగుట్ట బి-సెక్షన్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు, మెట్ల దారి పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ డిప్యూటీ స్వీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో అడ్డగుట్ట డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని సంబంధిత ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జిహెచ్ఎంసి ఏఈ విశ్వతేజ, బిఆర్ఎస్ నాయకులు సత్తయ్య గౌడ్, మనోహర్, వసంత, మహ్మద్, నర్సింగ్, దేవయ్య, గౌస్, హరి, లక్ష్మి, రామస్వామి పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి మంత్రి సొంత నిధులు

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హారతి పడుతున్న స్థానిక మహిళలు

సికింద్రాబాద్, జూన్ 12 ప్రభాతవార్తః దేశాలయాల అభివృద్ధికి తవంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్ భోలక్‌పూర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన వ్యక్తిగత నిధులు రూ. 10 లక్షలతో చేపట్టనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాయలం పున: నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ముందుగా మంత్రికి స్థానిక మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ సావిత్రి, పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జి పవన్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్‌రాజు, మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గురుమూర్తి, జనార్ధన్, జహంగీర్, యశోద, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిది

నాంపల్లి, జూన్ 12 ప్రభాతవార్త : ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పనని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చరమగీత పాడాలని, బాలకార్మికులను బంధ విముక్తులను చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమం అభినందించదగినదని, ఈరోజు నుండి పాఠశాలలు ప్రారంభమయ్యాయి కనుక వెంటనే ప్రభుత్వం పాఠశాలల మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బాలల హక్కులను కాలరాయకుండా వారి బంగారు బాల్యానికి విద్యనందించాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. తల్లిదండ్రులకు సామాజిక రక్షణతోపాటు ఆర్థిక భరోసా కల్పించినప్పుడే బాలకార్మిక వ్యవస్థ సమూలంగా రూపుమాపబడుతుందని ఆయన స్పష్టం చేశారు. చిన్నారి విద్యార్థులు చదువు ద్వారా జ్ఞానసంపదను పెంచుకోవాలని, తద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. బాలల చట్టాలు పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని, బాలల హక్కులను ఉల్లంఘిస్తే కఠినంగా శిక్షించాలని సుభాష్‌చంద్రబోస్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల ప్రజావేదిక గత 16 సంవత్సరాలుగా బాల్య వివాహ నిర్మూలన, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషిచేస్తుందని తెలిపారు. చివరిగా బాలల చదువు భవితకు వెలుగు అనే పునాది వేద్దామని పిలుపునిస్తూ బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు చంద్రబోస్ విశదీకరించారు.

తెలంగాణను అన్ని రంగాలలో తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే

కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

2కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్‌రవీంద్ర

కుత్బుల్లాపూర్, జూన్ 12 ప్రభాతవార్త : తెలంగాణను అన్ని రంగాలలో తీర్చిదిద్దిన ఘనత కేవలం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుదేనని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. తెలంగాణ దశాబ్ది

కుకునూర్‌పల్లిలో 14న వేలం పాటలు

కొండపాక, జూన్ 12, ప్రభాతవార్త : కుకునూర్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కూరగాయల మార్కెట్ 2023-24కుగానూ ఈనెల 14న వేలం వేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి మమత సోమవారం తెలిపారు. అలాగే త్రహసీల్దార్ కార్యాలయంలో ఉన్న నాలుగు షట్టర్లను, అలాగే ప్రభుత్వ ఫంక్షన్ హాల్‌ను వేలం వేయడం జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు రూ.10 వేలు చెల్లించి పాల్గొనాలన్నారు. 9 ఖాళీ చెక్కులు గ్రామ పంచాయతీకి ఇవ్వాలన్నారు. కూరగాయల మార్కెట్ వేలం దక్కించుకున్నవారు అదేరోజు సగం డబ్బులు చెల్లించాలన్నారు. ఫంక్షన్‌హాల్ దక్కించుకున్నవారు అదేరోజు మొత్తం డబ్బులు చెల్లించాల న్నారు. షటర్లు దక్కించుకున్న వారు మూడు నెలల కిరాయి అడ్వాన్స్ చెల్లించాలన్నారు.

ఐటి హబ్ ఏర్పాటు సిద్దిపేటకే తలమానికం

మాట్లాడుతున్న బిఆర్ఎస్‌వి నాయకులు

సిద్దిపేట రూరల్, జూన్ 12, ప్రభాతవార్త: ఐటీహబ్ ఏర్పాటు సిద్దిపేటకే తలమానికమని బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు మెరుగు మహేష్, నాయకులు రెడ్డి యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు పయ్యావుల శ్యామ్, పట్టణ అధ్యక్షుడు గరిపల్లి మహిపాల్‌గౌడ్ అన్నారు. సిద్దిపేటలో వారు సోమవారం మాట్లాడుతూ ఈనెల 15న ఐటీ హబ్ ప్రారంభించుకోవడం శుభపరిణామమన్నారు. ఐటీ హబ్‌లో 11 కంపెనీ ద్వారా రెండు షిఫ్టుల వారీగా 1600 మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలగనున్నాయని తెలిపారు. ఈనెల 13న నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 15న ప్రారంభించే ఐటీ హబ్ కార్యక్రమానికి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో బిఆర్ఎస్‌వి నాయకులు నరేష్‌యాదవ్, శ్రీకాంత్, గుజ్జ రాజు, సతీష్, రమేష్, రాములు, సతీష్, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

దుబ్బాక, జూన్ 12, ప్రభాతవార్త : సిఎం కేసిఆర్ పాలనలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉంటున్నారని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.3016 నుండి రూ. 4016 పెంచిన సందర్భంగా సోమవారం తెలంగాణ చౌరస్తలో సిఎం కేసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాకే వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళకు, దివ్యాంగులకు పింఛన్ అందించి సిఎం కేసిఆర్ పెద్ద దిక్కైనాడన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బురుగుకుంట(చెరువు)ను కాపాడండి

తహసీల్దార్‌కు వివరాలు తెలుపుతున్న గ్రామస్థులు

దుబ్బాక, జూన్ 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామ జీవనాధారమైన బురుగుకుంట(చెరువు) కాపాడాలని దుబ్బాక తహసీల్దార్ సలీం మీయా, ఇరిగేషన్ ఏఈ రోహిత్‌లకు గ్రామస్తులు విన్నవించారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు కుంట(చెరువు)లో మట్టి పోయడం జరుగుతుందని ఆరోపించారు. మట్టిని తొలగించి కుంట(చెరువు)ని కాపాడాని అధికారులకు సోమవారం గ్రామస్తులు విన్నవించారు. బురుగుకుంట(చెరువు)లో మట్టినిపోసిన వ్యక్తులపై ఇరిగేషన్ ఏఈ రోహిత్ దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయడం జరిగింది. దుబ్బాక తహశీల్దార్ ఎండి సలీం మీయా గ్రామస్తులతో మాట్లాడుతూ చెరువులో మట్టిని పోసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటుగా గ్రామస్తులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో భోజన వసతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల కోసం అమర్‌నాథ్ సేవా మండలి అమృత్సర్ సహకారంతో బాల్తాల్ వద్ద భోలే బండారి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పంచతరని వద్ద ప్రత్యేక లంగర్లు ఏర్పాట చేసి భోజన వసతి కల్పించడం జరుగుతుందని అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి అన్నారు. ఈమేరకు సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భోజనానికి సంబంధించిన సరకుల లారీని మంత్రి హరీష్‌రావు ఈనెల 13 ప్రారంభిస్తారన్నారు. పట్టణంలోని శరభేశ్వర అలయంలో శివ కల్యాణోత్సవం, 11 గంటలకు వాహన పూజతో పాటు అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అమర్‌నాథ్ వెళ్లే భక్తులందరూ బాల్తాల్ వద్ద గల 8వ నంబర్ లంగర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కైలాసం, మధుసూదన్, పరమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

గజ్వేల్ టౌన్, జూన్ 12 (ప్రభాతవార్త): పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ప్రజ్ఞాపూర్‌లోని బాలికల పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల యొక్క ఎన్‌రోల్‌మెంట్, మధ్యాహ్న భోజన పథకం గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనానికి కొత్త మెనూ వచ్చింది. మెనూ ప్రకారమే భోజనం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటమ్మ, ప్రేమలత, బాలస్వామి, మదునాల శ్రీనివాస్, లైబ్రరీ కో-ఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు.

పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

సిద్దిపేట రూరల్, జూన్ 12, ప్రభాతవార్త : రాష్ట్రంలో పెండింగ్‌లోఉన్న షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని, సవరించిన 5 జీవోలను గెజిట్‌చేసి విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం సోమవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 15ఏళ్లుగా ఉమ్మడి ఎపిలో, తెలంగాణ కాల పరిమితి ముగిసిన 73 రకాల షెడ్యూల్ పరిశ్రమల జీవోలను ప్రభుత్వం సవరించడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్న వేతనాలు పెరగడం లేదన్నారు. కనీస వేతనాల కోసం సీఐటీయూ అనేక ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేసి కోడులను

మాట్లాడుతున్న చుక్క రాములు

రూపొందించడం జరిగిందని దీంతో కార్మికులకు నష్టం జరుగుతుందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వేతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, ఐకెపి వివోఎల్ సమస్యలు పరిష్కరించాలన్నారు. కనీస వేతనాల పెంపకం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో ఉద్యమం చేపట్టడం జరుగుతుందని కార్మికులు కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోపాల స్వామి, భాస్కర్, స్వామి, కళావతి, మధు, పద్మ, చంద్రారెడ్డి, మహేష్, వేణుగోపాల్, రంగారెడ్డి, కనకయ్య, రవి, సమ్మయ్య, దుర్గయ్య, నర్సింలు, ఎల్లం, భాస్కర్, అంజయ్య పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు ఆహ్వానం

నర్సాపూర్, జూన్ 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని జక్కపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ గెస్ట్ ప్యాకల్టీల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జక్కపల్లి మోడల్ స్కూల్‌లో గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పిజిటిలో ఇంగ్లీష్, జ్యువాలజీ మాథ్స్, ప్యాకల్టీ కాగా టిజిటి తెలుగు, హిందీ సబ్జెక్ట్‌లకుగాను ప్యాకల్టీ నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తెలంగాణా రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సంప్రదించి వివరాలను తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సూచించారు.

పాఠశాలలు పునఃప్రారంభం

చిన్నశంకరంపేటలో జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు

చిన్నశంకరంపేట, జూన్ 12, ప్రభాతవార్త: వేసవి సెలవులు ముగియడంతో సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి. చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఉపాధ్యాయులు పాఠశాలకు తోరణాలను అంటించి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. మండల విద్యాధికారి కార్యాలయంలో పాఠ్యపుస్తకాలు రావడంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పుస్తకాలను తిసుకొని వెళ్లి విద్యార్థులకు పంపిణీ చేశారు.

వంతెనలో ఇరుక్కున్న లారీ

మిర్జాపల్లి వంతెన వద్ద ఇరుక్కుపోయిన వడ్ల బస్తాల లారీ

చిన్నశంకరంపేట, జూన్ 12, ప్రభాతవార్త: లారీలో సామార్థ్యానికి మించి వడ్ల బస్తాలను నింపడంవల్ల వంతెనలో ఇరుక్కుపోవడంతో వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. చిన్నశంకరంపేట నుండి నార్సింగ్‌కు కొనుగోలు కేంద్రం దాన్యం బస్తాలను నిర్వాహకులు లారీలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో మిర్జాపల్లి రైల్వే వంతెన వద్దకు రాగానే లారి అందులో ఇరుక్కుపోయింది. తహత్తుకు మించి బస్తాలను లోడు చేయడం వల్ల ధాన్యం బస్తాలు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పైన తాకడంతో కిందపడిపోయాయి. తప్పు ఎవరిదైనప్పటికి చివరికి నష్టం మాత్రం రైతన్నదే.... చివరకు బస్తాలను తోలగించడంతో లారీ అక్కడి నుండి సాయంత్రం వెళ్లిపోయింది.

శ్రీవిద్యాధరి క్షేత్రంలో కంచి పరమాచార్య ప్రత్యేక పూజలు

వర్గల్, జూన్ 12 (ప్రభాతవార్త): ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితుల మంత్రోచ్చరణలు, భక్తజనుల జయజయ ధ్వనుల మధ్య కంచి స్వామి వారు శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. మొదటగా కంచి మఠంలో స్వామివారు చంద్రమౌళీశ్వర పూజ తదితర కార్యక్రమాలలో పాల్గొన్నారు.

నేడు నాచగిరికి చేరుకోనున్న విజయేంద్ర సరస్వతి స్వామి

కంచి కామకోటి సర్వజ్ఞ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి విజయ యాత్రలో భాగంగా వర్గల్ మండలకేంద్రంలోని శ్రీ విద్యాసరస్వతి ఆలయానికి విచ్చేయడం జరిగింది. కాగా ఈనెల 13వ తేదీ మంగళవారం మండల పరిధిలోని శ్రీనాచగిరి లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి విచ్చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు.

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

-టిపిసిసి ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్

పెద్దశంకరంపేట, జూన్ 12 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని చీలపల్లి గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో ఇటీవలే మృతి చెందడంతో వారి తండ్రి సంగారెడ్డికి 2 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ షెట్కార్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, నాయకులు గంగారెడ్డి, రవీందర్, జైపాల్‌గౌడ్, సాయిరెడ్డి, మల్లయ్య, భూమయ్య, సాయిలు, మహిపాల్‌గౌడ్, జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వర్గల్, జూన్ 12 (ప్రభాతవార్త): మండలంలోని తున్కిఖాల్సా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సర పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. వారి గత స్మృతులను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు.

ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న పూర్వ విద్యార్థులు

సమావేశంలో ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్, ఎంపిడిఓ మార్టిన్‌లూథర్

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నర్సాపూర్, జూన్ 12, ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్ అధ్యక్షతనలో జరిగింది. సమావేశంలో సభ్యులు పలు ఆంశాలపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మార్టిన్ లూదర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని తీర్మానం చేశారు. కులవృత్తుల వారు ఈ నెల 30వ తేదీలోగా ప్రభుత్వం అందజేసె లక్షరూపాయిల ఆర్థిక సహాయానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పాత ఎంపిడిఓ సమావేశ మందిరానికి మరమ్మతులు చేయించి విలేకరులకు కేటాయించాలని ఎంపిటిసీ రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ అన్నారు. సమావేశంలో సభ్యులు గ్రామాల్లో బెల్టుషాపులు వెలిశాయని, దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని వారు సభలో తెలియజేయడం జరిగింది. ఈమేరకు సభ్యులు సమావేశంలో వివిధరకాల ఆంశాలపై సమస్యలపై మాట్లాడం జరిగింది. ఈ ఆంశాలను సంబందిత అధికారులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటీసి లు, వివిద ప్రభుత్వ శాఖ ల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి : ఎంపిడివో

చందంపేటలోని వైకుంఠదామాలో బోరు మోటారును ప్రారంభిస్తున్న ఎంపిడీవో ప్రవీణ్

చిన్నశంకరంపేట,జూన్ 12, ప్రభాతవార్త: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ అన్నారు. సోమవారం చందంపేటలోని వైకుంఠదామంలో బోరు మోటరును ప్రారంభించారు. ఆర్‌డబ్ల్యుఎస్ నిధుల ద్వారా ఇటీవల బోర బావిని తవ్వించామని, నిరు పుష్కలంగా పడటంతో బోరు మోటారును బిగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీలత, ఎంపీటీసీ శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయొద్దు

విజేతలకు ట్రోఫీని అందిస్తున్న మోహన్‌రెడ్డి

మిరుదొడ్డి, జూన్ 12, ప్రభాతవార్త: తల్లిదండ్రుల అశయాలను పిల్లలు వమ్ము చేయొద్దని ప్రజాహిత ఫౌండేషన్ చైర్మన్, దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హైస్కూల్‌లో నిర్వహించిన రెండురోజులపాటు నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలలో గెలుపు ఓటమి సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. అనంతరం సర్పంచ్ రంగనమైన రాములు, ఎంపిటిసి సుతారి నర్సింలు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డితో కలిసి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నంట బాపురెడ్డి, చార్వాక కుమార్, ధర్మారం మల్లయ్య, శ్రీనివాసాచారి, ప్రవీణ్, మంజీరా యూత్ క్లబ్ సభ్యులు గొట్టం బైరయ్య, లచ్చయ్య, తోట వెంకటరెడ్డి, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములను గుంజుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం

-బిజెపి మండల ఇన్‌ఛార్జి నందన్‌గౌడ్

వర్గల్, జూన్ 12 (ప్రభాతవార్త):

బిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కెసిఆర్ వర్గల్ మండలంలోని పేదల భూములను గుంజుకొని బినామీలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని వర్గల్ మండల బిజెపి ఇన్‌ఛార్జి నందన్‌గౌడ్ ఆరోపించారు. వర్గల్ మండలంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బిజెపి, బిజెవైఎం మండల నూతన కమిటీలను నియమించడంతో పాటు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్‌ఛార్జి నందన్‌గౌడ్, బిజెవైఎం జిఆల్ల ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి ఉమ్మడిగా కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. సిఎం కెసిఆర్ కొనసాగిస్తున్న నిజాం నిరంకుశ, అవినీతి కుటుంబ పాలనను అంత మొందించేది భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు ప్రదీప్‌గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మధు, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దిండి నాగరాజు, ఉపాధ్యక్షుడు యశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న నందన్‌గౌడ్

3కె రన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

అభివృద్ధిలో హుస్నాబాద్ నెం1 : ఎమ్మెల్యే

హుస్నాబాద్, జూన్ 12, ప్రభాతవార్త : సంక్షేమం, అభివృద్ధిలో హుస్నాబాద్ నియోజకవర్గం నెంబర్‌వన్‌లో ఉందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రన్(పోలీస్ శాఖ పరుగు) 3కె రన్‌ను ఆయన పట్టణంలోని మార్కెట్ యార్డు నుండి జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రన్‌లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందన్నారు. పోలీస్ శాఖ ద్వారా ఇదివరకు సైతం పరుగు పందాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ రన్‌లో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్.సీఐ ఎర్రల కిరణ్,ఎస్ఐ తోట మహేష్,జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి

2కె రన్‌ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ వనితారెడ్డి

దుబ్బాక, జూన్ 12, ప్రభాతవార్త : ఆరోగ్యమే మహా భాగ్యం అని, ప్రతి మనిషికి శారీరక శ్రమ చాలా ముఖ్యమని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాకలో తెలంగాణ తల్లి విగ్రహం నుంచి మారమ్మ దేవాలయం వరకు 2కే రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వనితారెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. 2కే రన్‌లో పాల్గొని గెలుపొందినవారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు ప్రతి మనిషి వాకింగ్, యోగా వంటివి అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ మహేంధర్, అక్బర్‌పేట ఎస్ఐ గంగారాజు, మిర్‌దొడ్డ ఎస్ఐ శ్రీధర్, వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పణ ఎల్లం, 9వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి, ఎంగారి రాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ పట్టణంలో 2కె రన్

2కె రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

గజ్వేల్, జూన్ 12 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 2కె రన్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుండి ఐటిసి కార్యాలయం మీదుగా పోలీస్‌స్టేషన్ వరకు విద్యార్థులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, పోలీసులు 2కె రన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గడా అధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి అమరా వతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, అక్కారం సర్పంచ్ బాల్‌చంద్రం, యువజన సంఘాల నాయకులు దేశబోయిని నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు. 2కె రన్‌లో విజేతలుగా నిలిచినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, యూనిఫామ్ ఇవ్వాలి

-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండస్వామి

గజ్వేల్, జూన్ 12 (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు టెక్ట్స్‌బుక్స్, యూనిఫామ్‌లను వీలైనంత త్వరగా ఇవ్వాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సైతం విద్యా సంవత్సరం మొదలై రెండుమూడు నెలలు గడిచినా విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్ సకాలంలో ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడ్డారని, ఈ సంవత్సరం కూడా అదేవిధంగా చేయకుండా త్వరగా ఇవ్వాలన్నారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు, పెట్టెలు, ప్లేట్లు సకాలంలో ఇచ్చి విద్యార్థులకు సహకరించాలన్నారు.

గౌరారంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

వర్గల్, జూన్ 12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని గౌరారం గ్రామంలో మాజీ సర్పంచ్ భోంరెడ్డి నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం గజ్వేల్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం శివాజీ యూత్ శ్రీరామ్ యూత్ తలపడగా శ్రీర

బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న డిఎస్‌పి వెంకట్‌రెడ్డి

బోరంచ నల్లపోచమ్మను దర్శించుకున్న డిఎస్‌పి

మనూర్, జూన్ 12, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలో భక్తులతో నిత్యపూజలందుకుంటున్న నల్లపోచమ్మ ఆలయాన్ని డిఎస్‌పి వెంకట్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న డిఎస్‌పిని ఆలయ మర్యాదలతో అలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా డిఎస్‌పి వెంకట్‌రెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐ లక్ష్మణ్‌లతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐలకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలుఅ అందించారు. ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి డిఎస్‌పికి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.

బోరంచ నల్లపోచమ్మ హుండీ లెక్కింపు

మనూర్, జూన్ 12, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామాల్లో భక్తులతో నిత్యపూజలందుకుంటున్న నల్లపోచమ్మ ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. ఆలయంలో ఇటీవల 7 వారాల జాతర ఉత్సవాలు నిర్వహించగా గత గురువారం జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. 7 వారాల ఉత్సవాలకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్న విషయం పాఠకులకు విధితమే. ఆలయ హుండీని ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ విజయలక్ష్మి, ఆలయ ఇఓ మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ హుండీని లెక్కించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి భక్తులు 9లక్షల రూపాయల 49వేల వేల 473 రూపాయలను భక్తులు సమర్పించుకున్నట్లు ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. డిఎస్‌పి వెంకట్‌రెడ్డి సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐ లక్ష్మణ్, సంగమేశ్వర్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతస్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన టిపిసిసి నేత నరోత్తం

న్యాల్‌కల్, జూన్ 12, ప్రభాతవార్త: అనారోగ్యంతో అవస్థలు పడుతున్న మండలంలోని అత్నూర్ మాజీ సర్పంచ్ విజయ్‌పాటిల్‌ను టిపిసిసి నేత వై నరోత్తం పరామర్శించారు. సోమవారం అత్నూర్‌లోని విజయ్‌పాటిల్ నివాసానికి చేరుకున్న నరోత్తం విజయ్‌పాటిల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటిసి సభ్యులు శివాజీ పాటిల్, జహీరాబాద్ మం డల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, కో-ఆప్షన్ సభ్యులు మైనోద్ది న్, నాయకులు మహ్మద్ యూసుఫ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వల్లూర్‌లో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

నాగల్‌గిద్ద, జూన్12, ప్రభాతవార్త: మండలంలోని వల్లూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, వల్లూర్ గ్రామ సర్పంచ్ మేత్రి పండరి సోమవారం గ్రామంలో భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేత్రి పండరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామంలో 20లక్షల రూపాయల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్డును నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.పంచాయితీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

14 నుంచి సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్

-జిల్లా ఎస్‌పి యం రమణకుమార్

సంగారెడ్డి టౌన్, జూన్ 12, ప్రభాతవార్త: రాష్ట్ర పోలీసు నియామకాల్లో భాగంగా తుది రాత పరీక్షల్లో అర్హత సాధించిన ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 4వ తారీఖు నుంచి 26వ తీదీ వరకు కొనసాగుతుందని జిల్లా ఎస్‌పి యం రమణకుమార్ తెలిపారు. తుది రాత పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ లెటర్‌తో పాటు సంబందిత దృవపత్రాలను ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు జిరాక్స్ కాఫీలను సైతం తీసుకుని అభ్యర్థులకు కేటాయించిన తీదీన పట్టణంలోని పోలీసు కళ్యాణ మండపంకు హాజరుకావాలని సూచించారు. 7065 మంది అభ్యర్థులు తుది రాత పరీక్షల్లో అర్హత పొందారని, 7065 మంది అభ్యర్థుల సర్టిఫికెట్స్‌లను వెరిఫికేషన్ చేయనున్నట్లు ఎస్‌పి రమణకుమార్ వివరించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి

ఆర్‌డిఓకు శాలవా కప్పి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

జహీరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త: జహీరాబాద్ ఆర్‌డిఓగా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రెడ్డి సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును మర్యాద పర్వకంగా కలుసుకున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యేకు కలుసుకున్న ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డిని తనే స్వయంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రెవిన్యూ సంబంధమైన విషయాలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె స్వామి పాల్గొన్నారు.

మార్కెట్‌కు వెళ్లిన మహిళా అదృశ్యం

భర్త ఫిర్యాదుతో కేసు నమోదు

పటాన్‌చెరువు, జూన్ 12, ప్రభాతవార్త: జిన్నారం మండలం జంగంపేట గ్రామానికి చెందిన బొక్క మాధవి భర్త శేఖర్‌రెడ్డి వయస్సు 33 సంవత్సరాలు. ఈనెల 7న మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో జిన్నారంలో మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు తీసుకొస్తానని ఇంటి నుండి వెళ్ళి తిరిగి రాలేదని, ఆమెకు మతిస్థిమితం సరిగాలేదని, ఆమె ఆచూకీ గురించి బంధువుల వద్ద ఇతర చోట్ల వెతికినా జాడ తెలియలేదని ఆమె భర్త బొక్క శేఖర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అదృశ్యమైన మహిళ ఆచూకీ తెలిసిన వారు జిన్నారం ఎస్‌ఐ 8712656750కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ విజయ్‌రావు తెలిపారు.

ఐపిఎల్ గ్రాండ్ ఫినాలే విజేతలను వెల్లడించిన పరిమ్యాన్

దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమాలను ఆనందోత్సాహాలలో తెలియాడిస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముగిసినప్పటికీ పరిమ్యాచ్ వినియో గదారులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీత్ కా త్యోహార్ ఫైనల్ ను వేడుక చేసుకుంటున్నారు. టోర్నమెంట్ సమయంలో చాలా మంది ఆటగాళ్లు తమ అద్భుతమైన క్రికెట్ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. మరి యు అద్భుతమైన రివార్డులను సొంతం చేసుకున్నారు. విజయాలతో కూడిన పండుగ జీత్ కాత్యోహార్, మొత్తం ఐపిఎల్ సీజన్ అంతటా పోటీలో పాల్గొనేవారిని ఆకర్షనీయమైన రీతిలో అద్భుతమైన బహుమ తులు పరిచయం చేసింది. ఉత్తరప్రదేశ్, లక్నో, ముంబై, రాజస్తాన్, ఆహ్మదాబాద్, హైదరాబాద్ మరియు ఇతర నగరాలతో సహా భారదే శంలోని వివిధ నగరాలు మరియు రాష్ట్రాల నుంచి 500 మందికిపైగా విజేతలు ఎంపికైయ్యారు. సరికొత్త టాటా హారియర్ కారు, ఐపీఎల్‌కి 100 టిక్కెట్లు,10 మ్యాక్‌బుక్స్ ఎయిర్ మరియు 10పిఎస్5 కన్సోల్‌లు విజయవంతంగా విజేతలకు అందించారు. మహారాష్ట్రలో ముం బైకి చెందిన మహిళ జైన్‌కారు విజేతగా నిలిచారు.

సంగారెడ్డిలో తెలంగాణ రన్‌ను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి దృశ్యం

జహీరాబాద్‌లో తెలంగాణ రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, పోలీసు అధికారుల దృశ్యం

మిర్జాపూర్ పిహెచ్‌సిలో దశాబ్ది ఉత్సవాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ల దృశ్యం

న్యాల్‌కల్ పిహెచ్‌సిలో రక్తహీనత నివారణపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ల దృశ్యం

కొనసాగుతున్న రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

సంగారెడ్డిలో తెలంగాణ రన్ పాల్గొన్న ఎంపి, జడ్పీ చైర్మన్, ఎస్‌పి

సంగారెడ్డి టౌన్, జూన్ 12, ప్రభాతవార్త: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ రన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి జండా ఊపి తెలంగాణ రన్‌ను ప్రారంభించారు. పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభమైన తెలంగాణ రన్ డిజె పాటలతో, తెలంగాణ నినాదాలతో ఉత్సహ భరితంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. కొత్త బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి యం రమణకుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసు శాఖలో అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. పోలీసు కార్యాలయాలు కార్పోరేట్ కార్యాలయాలుగా తలపించేలా అధునాతన హంగులతో నిర్మించడం జరిగిందని, ఫ్రెండ్లీ పోలీసు విధాఆన్ని పాటిస్తూ ప్రజలకు చేరువయ్యామన్నారు. డైల్ 100 కాల్స్‌లకు 6 నిమిషాల వ్యవధిలోనే స్పందించడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన 9 సంవత్సరాలలో రాష్ట్రంలో ఏర్పడిన ప్రగతిని వివరించారు. ఎంపి బిబి పాటిల్ మాట్లాడుతూ తెలంగాణలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో భారత దేశంలోని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, జిల్లా ఎస్‌పి యం రమణకుమార్, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి రవి, వైస్ చైర్మన్ లత విజేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్‌ఓ నగేష్, డిఎస్‌పి బి రవీంద్రారెడ్డి, పట్టణ యువత, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోలీసు శాఖ అధ్వర్యంలో తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ 2 కే రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని త్రివర్ణ రంగుల బెలూన్‌ను వదిలి రన్‌ను ప్రారంభించి యుతను ఉత్సహ పరిచారు. పట్టణంలోని ఐబి గెస్ట్ హౌజ్ నుంచి తెలంగాణ రన్ ప్రారంభం అయి ఎంఆర్‌హెచ్‌ఎస్ పాఠవాల వరకు కొనసాగింది. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ జయదేవ్, డిఎస్‌పి రఘు, మున్సిపల్ కమీషనర్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సంపత్, స్వామి, తోట భూపతి, నోముల వెంకటేశం, శ్రీకాంత్, పరమేష్, కాశీనాథ్, వినయ్‌కుమార్, ఏడుకొండలు, సురేష్, ఇజ్రాయిల్ బాబి, శివప్ప, లావన్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

రక్తహీనత వద్దు.. ఆరోగ్య సమాజమే ముద్దు

న్యాల్‌కల్, జూన్ 12, ప్రభాతవార్త: సురక్షిత మాతృత్వం కోసం రక్తహీనత నివారణ, నియంత్రణ మార్గదర్శకాలపై మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశావర్కర్లకు, ఏఎన్‌ఎంలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో ఏఎన్‌ఎం, ఆశావర్కర్‌లకు డాక్టర్లు, సిహెచ్‌ఓలు పలు సూచనలు, సలహాలు అందచేశారు. పౌష్టికాహారం లోపాలు, మలేరియా, హెచ్‌ఐవి లాంటి సంక్రమిత వ్యాధుల వల్ల, సూక్ష్మపోషకాల లోపాల మూలంగా రక్తహీనల ఏర్పడే అవకాశాలు ఉంటాయని ఆయా ఆసుపత్రుల డాక్టర్లు నృపెన్ చక్రవర్తి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్వేతప్రియలు పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, మాత్రలు వేసుకంటున్నది లేనిది తరుచూ పరర్యవేక్షిస్తూ ఉండాలని వివరించారు.

14న వైద్యారోగ్య దినోత్సవం

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14న వైద్యారోగ్య దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు న్యాల్‌కల్, మిర్జాపూర్(బి) గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు శ్వేతప్రియ, నృపెన్ చక్రవర్తిలు పేర్కొన్నారు. ఆసుపత్రుల పరిధిలోని ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు, సిబ్బందికి ఉత్సవాల విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు అందచేశారు. నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ శివారులోని పస్తాపూర్ గ్రామ శివారులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని డాక్టర్‌లు పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్లు శ్వేతప్రియ, నృపెన్ చక్రవర్తి, సిహెచ్‌ఓ మొగులయ్య, ప్రదీప్‌కుమార్, సూపర్‌వైజర్ మార్త, సిహెచ్‌ఎన్ శ్యామల, మల్కాపురం మల్లికార్జున్, ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

డిసిఎంఎస్ ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ

విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్‌ల దృశ్యం

జహీరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త: డిసిఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రంలో రైతులకు విత్తనాలను పంపిణి చేశా రు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు రైతులకు సోయ, జనుము, జిలుగ విత్తనాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం రైతులు సంక్షేమానికి పాటుపడుతోందని, సబ్సిడీలపై విత్తనాలు, ఎరువులను అందించడంతో పాటు పంటల సాగుకు పెట్టుబడులు సైతం అందిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు ఏడి భిక్షపతి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ దాసరి మచ్చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహి యోద్దిన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఝరాసంగం మండల బిఆర్‌ఎస్ మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, అధికారు లు వెం కటేశం, పురుషోత్తంరెడ్డి, నర్సింహాగౌడ్, బెజుగం సతీష్, వైద్యనాథ్, నామ రవికి రణ్, ఇజ్రాయిల్ బాబి, ప్రభు పాటిల్, సత్యం ముదిరాజ్, దత్తు పాల్గొన్నారు.

మెషిన్ లెర్నింగ్‌పై అధ్యాపక వికాస కార్యక్రమం

పటాన్‌చెరువు, జూన్ 12, ప్రభాతవార్త: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 26-28 తేదీలలో 'మెషిన్ లెర్నింగ్-ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్‌డిసి) నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రొఫెసర్ టి.మాధవి, ప్రొఫెసర్ కె.మంజునాథాచారి సోమవారం సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఇంజనీరింగ్, టెక్నాలజీకి ఎలా అన్వయించవచ్చో అర్థం చేసుకోవడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాంతో పాల్గొనే వారిని సన్నద్ధం చేయడానికి దీనిని రూపొందించినట్లు వారు తెలిపారు. ఇందులో పాల్గొనేవారు ఆచరణాత్మక అవగాహనతో శిక్షణ పొందడమే గాక పరిశోధన సహకారం కోసం ఇతర గ్రూపుల సహకారం కోరవచ్చని చెప్పారు. మెషిన్ లెర్నింగ్ ప్రాథమిక లక్ష్యం కంప్యూటర్ సిస్టమ్‌లను రూపొందించడం, డేటాలోని సంక్లిష్ట నమూనాలు, సంబంధాలను విశ్లేషించి అర్థం చేసుకోవడం, ఖచ్చితమైన అంచనాలను రూపొందించడానికి, చర్యలు తీసుకోవడానికి వీలు కల్పించడమన్నారు. ఈ పద్ధతులను వినియోగించి కొత్త సమస్యలను సులువుగా పరిష్కరించగలిగే ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందవచ్చని నిర్వాహకులు తెలియజేశారు. ఈ ఎఫ్‌డిసిని విద్యావేత్తలు, పరిశోధన స్కాలర్లు, బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ చదివే వారి కోసం ఉద్దేశించామని, ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ఈనెల 26లోపు నమోదు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పీవీ రామకృష్ణ 8106021619ని సంప్రదించాలని సూచించారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

- గైర్హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

కొల్చారం, జూన్12 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కొల్చారంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మండలంలోని అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు మూడు నెలలకు ఒక సారి మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలి అధ్యక్షతన అధికారులు నిర్వహిస్తుంటారు. ఈ కీలకమైన సమావేశంలో ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో పాల్గొనాల్సిన అవసరం ఉంటుంది. కానీ కొల్చారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముంజుల అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పోటాపోటీగా గైర్హాజరు కావడతో వెల వెలబోతున్న కుర్చీల నడుమ చదువింపుల ప్రక్రియ ముగిసింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపేందుకు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు రోజు రోజుకు వాటి నిర్వహణ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని మరింత సన్నగిల్లేలా కొనసాగుతున్నాయని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు హాజరు కావాల్సిన సర్వసభ్య సమావేశంలో కింది స్థాయి సిబ్బంది వారి తరపున హాజరు కావడంతో సమస్యలు పరిష్కారం చూపే వారు లేక కేవలం చదివింపుల ప్రక్రియగానే సమావేశం కొనసాగింది. ఈ సమా వేశంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో కృష్ణవేణి, సూపరింటిండెంట్ విఠల్ నాయక్ తదితరులు ఉన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

కనీస వేతనాలకు నోచుకొని కార్మికులు

- సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

పటాన్‌చెరువు, జూన్ 12, ప్రభాతవార్త: గత 15 ఏళ్లుగా కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని వెంటనే కనీస వేతనాలు పెంచాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పటాన్‌చెరువు పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగిన సీఐటీయు కార్యకర్తల సమావేశంలో మల్లికార్జున్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వెంటనే కనీస వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. 15 సంవత్సరాల నుండి కనీస వేతనాలు పెరగడం లేదని, ఇది అత్యంత దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో అన్ని జీఓల కాలపరిమితి ముగిసినప్పటికీ వాటిని సవరించకపోవడం దారుణమన్నారు. నేడు అన్ని రకాల నిత్యవసరాల ధరలు పెరుగుతున్నప్పుడు కార్మికుల వేతనాలు ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. కాల పరిమితి ముగిసిన అన్ని జీఓలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12 నుంచి జూలై 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఈ ఆందోళనలలో కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు కె.రాజయ్య, నరసింహారెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ కాల్వ మాకొద్దు

తీర్మాణం చేసి ఆర్డీఓ కార్యాలయంలో అందజేత

ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న రైతులు

సిద్దిపేట రూరల్, జూన్ 12, ప్రభాతవార్త : చిన్నకోడూరు గ్రామ శివారులోని చౌదారం రోడ్డులో 06-33 గుంటల భూమి కాల్వ నిర్మాణం కోసం తాము ఇచ్చే ప్రసక్తిలేదని మైనర్ కాల్వ అవసరం లేదని బాధిత రైతులు సిద్దిపేటలో సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఇటీవల చిన్నకోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహశీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సైతం రైతులు కాల్వ నిర్మాణం అవసరం లేదని తీర్మాణం చేసి ఇచ్చినట్లు తెలిపారు. తమ వ్యవసాయ భూముల్లో ఎలాంటి కాల్వ నిర్మాణం చేపట్టొదన్నారు. రెండు కిలోమీటర్ల దూరంలో రంగనాయకసాగర్, పక్కనే పెద్ద చెరువు ఉందని సాగునీటి సౌకర్యానికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. మైనర్ కాల్వ నిర్మాణం అవసరం లేదని రైతులు తీర్మాణం చేశారు. కార్యక్రమంలో రైతులు గోవిందారం శ్రీనివాస్, మన్నె మల్లయ్య, రెడ్డి రవీందర్‌రెడ్డి, కర్నె బాల్‌రెడ్డి, చంద్రం, పద్మ, రంగారెడ్డి, సాలవ్వ, లావణ్య, రాజయ్య, రామచంద్ర ం, రాజలింగం, నరేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం : కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 13 మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని పిఎస్‌ఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, సెర్ప్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

బూచ్‌నెల్లిలో వాల్మీకి ఆలయ ప్రారంభోత్సవం

-గ్రామంలో ముదిరాజ్ సంఘం జండావిష్కరణ

జహీరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త: మహా రామాయణ కావ్య ప్రధాత మహర్షి వాల్మీకి మహారాజ్ ఆలయాన్ని, ముదిరాజ్ సంఘం జెండాను మండలలోని బూచ్‌నెల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించి ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముదిరాజ్ సంఘం తాలుకా నాయకులు ముదిరాజ్ నారాయణ, సంగప్ప ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, ముదిరాజ్ బరూర్ దత్తాత్రి, రవి ముదిరాజ్‌లు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొట్ట మొదటి మహర్షి వాల్మీకి మహారాజ్ ఆలయం బూచ్‌నెల్లి గ్రామంలో నిర్మించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ముదిరాజ్ సంఘం నాయకులను బూచినెల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డి మహేష్, అశోక్, గుండప్ప, దినేష్, మహేష్,